574) దేవగాంధారి

ప॥ చిత్తగించి మాపై దయసేతువుగాక। బత్తిగలవాడమిత పచ్చిసేయనేల॥

చ॥ మక్కువ నీ పాదాలు మరిగిన దాన నేను। యెక్కువ తక్కువ మాట లికనేలా।
చెక్కులు నీవు నొక్కగా సేద దీరినట్టిదాన। పక్కన నంతేసి వేరే పరాకులేలా॥

చ॥ చేరి నీకు నే పొద్దు చెప్పినట్టు సేసేదాన। కూరిమినీలో వట్టి గుట్లేలా।
మేరతో నీ సన్నలతో మెలగేటి యట్టిదాన। గారవించితివి నన్ను కడమ మరేలా॥

చ॥ కందువ నీ కౌగిటికి గలిగిన యట్టిదాన। చందాలు సేసుక వట్టి జాగులేలా।

**************************************************************************************************



**************************************************************************************************

యిందుకే శ్రీవేంకటేశ యిట్టె నన్ను గూడితివి। చెందెను నీ దయ నాపై చింత లికనేలా॥